నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని యమన్కు పంపినప్పుడు, అతనికి ఇలా ఆదేశించారు: ఆవుల విషయంలో, ప్రతీ ముప్పై ఆవుల నుండి ఒక మగ లేదా ఆడ దూడను

ము’ఆద్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని యమన్కు పంపినప్పుడు, అతనికి ఇలా ఆదేశించారు: ఆవుల విషయంలో, ప్రతీ ముప్పై ఆవుల నుండి ఒక మగ లేదా ఆడ దూడను తీసుకోవాలి, మరియు ప్రతీ నలభై ఆవుల నుండి ఒక
ముసన్నను (రెండు సంవత్సరాల ఆడ దూడను) తీసుకోవాలి, మరియు ప్రతీ యుక్తవయస్కుడి నుండి
- అనగా యుక్తవయస్సు వచ్చినవాడి నుండి - ఒక దీనారు లేదా దానికి సమానమైన మఆఫిర్, అనగా యమన్లో ఉండే వస్త్రాలను తీసుకోవాలి. [సాక్ష్యాల ఆధారంగా ప్రామాణికమైనది] [అబూదావూద్, అత్తిర్మిదీ, అన్నసాయీ, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్, ముఆజ్ బిన్ జబల్ రదియల్లాహు అన్హు’ను ప్రజలకు విద్యను బోధించడానికి మరియు వారిని ఇస్లాం వైపు ఆహ్వానించడానికి యమన్ వైపుకు పంపిస్తూ, ఆయన అతనికి ఇలా ఆదేశించినారు: ముస్లింల నుండి వారి ఆవుల జకాత్ను తీసుకోవాలి, ప్రతీ ముప్పై ఆవుల నుండి ఒక సంవత్సరం నిండిన మగ దూడ (తబీఅ) లేదా ఆడ దూడ (తబీఅ) తీసుకోవాలి, మరియు ప్రతీ నలబై ఆవుల నుండి రెండు సంవత్సరాలు నిండిన ఒక ఆడ దూడ (ముసిన్నహ్) తీసుకోవాలి. మరియు గ్రంథ ప్రజలైన యూదులు మరియు క్రైస్తవులలోని ప్రతీ యవ్వనుడైన పురుషుని నుండి ఒక దీనారు, లేదా ఒక దీనారుకు సమానమైన 'మఆఫిరి' అని పిలువబడే యెమెన్ వస్త్రాలను జిజియాగా తీసుకోవాలి.

https://sunnah.global/hadeeth/te/show/64632